# హోషేయ 2:11 శిక్షా కాలమును గూర్చి మాట్లాడుచున్న మాట అదేమి ప్రవచనము కాదు.

=====================

**హోషేయ 2:11. దాని ఉత్సవకాలములను పండుగలను అమావాస్యలను విశ్రాంతి దినములను నియామక కాలములను మాన్పింతును.**

**దీనికి కొలస్సీ 2:16 కీ ఏమి సంబంధం లేదు**

[కొలస్సీ 2:16. కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పుతీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. 17. ఇవి రాబోవువాటి ఛాయయేగాని నిజస్వరూపము మెస్సీయలో ఉన్నది.]

## హోషేయ 2 వ అధ్యాయము: పూర్తిగా చదవండి:

====================================

1. మీరు నా జనులని మీ సహోదరులతోను జాలి నొందినవారని మీ స్వదేశీయులతోను మీరు చెప్పుడి.

Isaac E. Kusuma

2. నేను దాని బట్టలను పెరికిపేసి పుట్టిన నాటివలె దానిని దిగంబరురాలినిగా చేసి, పాడుపెట్టి యెండిపోయిన భూమివలెను ఉంచి, దప్పిచేత లయపరచకుండునట్లు,

3. మీ తల్లి పోకిరి చూపుచూడకయు దాని స్తనములకు పురుషులను చేర్చుకొనకయు నుండునట్లు మీరు ఆమెతో వాదించుడి; అది నాకు భార్య కాదు, నేను దానికి పెనిమిటిని కాను;

4. దాని పిల్లలు జారసంతతియైయున్నారు, వారి తల్లి వేశ్యాత్వము చేసియున్నది, వారిని కన్నది అవమానకరమైన వ్యాపారము చేయునది గనుక వారియందు నేను జాలిపడను.

5. అది నాకు అన్నపానములను గొఱ్ఱెబొచ్చును జనుపనారయు తైలమును మద్యమును ఇచ్చిన నా విటకాండ్రను నేను వెంటాడుదుననుకొనుచున్నది.

6. ముండ్ల కంచె దాని మార్గములకు అడ్డము వేయుదును; దాని మార్గములు దానికి కనబడకుండ గోడ కట్టుదును.

7. అది తన విటకాండ్రను వెంటాడి వారిని ఎదుర్కొనలేక పోవును; ఎంత వెదకినను వారు దానికి కనబడకయుందురు. అప్పుడు అది ఇప్పటి కంటె పూర్వమే నా స్థితి బాగుగనుండెను గనుక నేను తిరిగి నా మొదటి పెనిమిటియొద్దకు వెళ్లుదుననుకొనును.

8. దానికి ధాన్య ద్రాక్షారస తైలములను విస్తారమైన వెండి బంగారములను ఇచ్చినవాడను నేనేయని విచారింపక అది వాటిని బయలుదేవతకు ఉపయోగపరచెను.

9. కాబట్టి నా ధాన్యమును నా ద్రాక్షారసమును వాటి వాటి కాలములలో ఇయ్యక దీనియొద్ద నుండి తీసివేసెదను. దాని మాన సంరక్షణార్థమైన నా గొఱ్ఱెబొచ్చును జనుపనారయు దానికి దొరకకుండ నేను ఉంచుకొందును;

10. దాని విటకాండ్రు చూచుచుండగా నేను దాని పోకిరితనమును బయలుపరతును, నా చేతిలో నుండి దాని విడిపించువాడొకడును లేకపోవును.

**11. దాని ఉత్సవకాలములను పండుగలను అమావాస్యలను విశ్రాంతి దినములను నియామకకాలములను మాన్పింతును.**

12. ఇవి నా విటకాండ్రు నాకిచ్చిన జీతమని అది తన ద్రాక్ష చెట్లను గూర్చియు అంజూరపు చెట్లను గూర్చియు చెప్పినది గదా. నేను వాటిని లయపరతును, అడవిజంతువులు వాటిని భక్షించునట్లు వాటిని అడవివలె చేతును.

13. అది నన్ను మరచిపోయి నగలుపెట్టుకొని శృంగారించుకొని బయలుదేవతలకు ధూపమువేసి యుండుటను బట్టియు దాని విటకాండ్రను వెంటాడియుండుటనుబట్టియు నేను దానిని శిక్షింతును; ఇది యూవె వాక్కు.

14. పిమ్మట దానిని ఆకర్షించి అరణ్యములోనికి కొనిపోయి అక్కడ దానితో ప్రేమగా మాటలాడుదును;

15. అక్కడనుండి దానిని తోడుకొనివచ్చి దానికి ద్రాక్షచెట్లనిత్తును; ఆకోరు (శ్రమగల) లోయను నిరీక్షణద్వారముగా చేసెదను, బాల్యమున ఐగుప్తు దేశములోనుండి అది వచ్చినప్పుడు నా మాటవినినట్లు

16. అది ఇచ్చటనుండి నా మాట వినును; నీవు బయలు అని నన్ను పిలువక నా పురుషుడవు అని పిలుతువు, ఇదే యూవె వాక్కు.

17. అది ఇక మీదట బయలుదేవతల పేళ్లను జ్ఞాపకమునకు తెచ్చుకొనకుండను అవి దాని నోట రాకుండను నేను చేసెదను.

Isaac E. Kusuma

18. ఆ దినమున నేను నా జనులపక్షముగా భూజంతువులతోను ఆకాశపక్షులతోను నేలను ప్రాకుజంతువులతోను నిబంధన చేయుదును. విల్లును ఖడ్గమును యుద్ధమును దేశములో ఉండకుండ మాన్పించి వారిని నిర్భయముగా నివసింపజేయుదును.

19. నీవు నిత్యము నాకుండునట్లుగా నేను నీతినిబట్టి తీర్పు తీర్చుటవలనను, దయాదాక్షిణ్యములు చూపుటవలనను నిన్ను ప్రధానము చేసికొందును.

20. నీవు యావెను ఎరుగునట్లు నేను నమ్మకమునుబట్టి నిన్ను ప్రధానము చేసికొందును.

21. ఆ దినమున నేను మనవి ఆలకింతును; ఆకాశపు మనవి నేను ఆలకింపగా అది భూమి యొక్క మనవి ఆలకించును;

22. భూమి ధాన్య ద్రాక్షారసతైలముల మనవి ఆలకింపగా అవి యెజ్రెయేలు చేయుమనవి ఆలకించును.

23. నేను దానిని భూమియందు నాకొరకై విత్తుదును; జాలినొందని దానియందు నేను జాలిచేసికొందును; నా జనము కానివారితో మీరే నా జనమని నేను చెప్పగా వారు నీవే మా యెలోహీమ్  అని యందురు; ఇదే యావె వాక్కు.

**ఇశ్రాయేలు - యూదా వారు బబులోను, అష్షూరు చెరకు పోతున్న మయములో హోషేయ ద్వారా పలకబడిన మాట అది. దానిని తీసుకుని ఈ క్రైస్తవ అబద్ద బోధకులు వాక్యం తెలియని అమాయక విశ్వాసులకు విశ్రాంతిదినం, నియామక కాలములులేవు అవి కొట్టివేయబడతాయని ప్రవచనం ఉంది అంటూ మోసగిస్తున్నారు. ఇది ఎంతటి మోసమో చదువరులు గ్రహించాలి.**

Isaac E. Kusuma

**యిర్మీయా కాలములో కూడా యిర్మీయా ఇలాగే మాట్లాడాడు.**

**తరువాత మరళా ప్రేమగా  స్పందించిన వాక్యాలు చూడండి.**

**========================================**

యిర్మీయా 7:34 ఉల్లాస ధ్వనియు ఆనందధ్వనియు పెండ్లికుమారుని స్వరమును పెండ్లికుమార్తె స్వరమును యూదా పట్టణములలోను యెరూషలేము వీధులలోను **లేకుండచేసెదను;** ఈ దేశము తప్పక పాడైపోవును.

యిర్మీయా 16:9 సైన్యములకధిపతియు ఇశ్రాయేలు దేవుడునైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు మీ కన్నుల ఎదుటనే మీ దినములలోనే సంతోషధ్వనిని ఆనందధ్వనిని పెండ్లికుమారుని స్వరమును పెండ్లికుమార్తె స్వరమును ఈ చోట **వినబడకుండ మాన్పించెదను.**

యిర్మీయా 25:10 సంతోషనాదమును ఉల్లాస శబ్దమును, పెండ్లికుమారుని స్వరమును పెండ్లికుమార్తె స్వరమును తిరుగటిరాళ్ల ధ్వనిని దీపకాంతిని వారిలో **ఉండకుండ చేసెదను.**

యిర్మీయా 33:11 సంతోష స్వరమును ఆనంద శబ్దమును పెండ్లికుమారుని స్వరమును పెండ్లికుమార్తె స్వరమును యావె మంచివాడు, ఆయన కృప నిరంతరముండును, సైన్యములకధిపతియగు యావెను స్తుతించుడి **అని పలుకువారి స్వరమును మరల వినబడును;** యావె మందిరములోనికి స్తుతి యాగములను తీసికొని వచ్చువారి **స్వరమును మరల వినబడును**; మునుపటివలె ఉండుటకై చెరలోనున్న యీ దేశస్థులను నేను రప్పించుచున్నానని యావె సెలవిచ్చుచున్నాడు.

**ఉల్లాస ధ్వనియు ఆనందధ్వనియు పెండ్లికుమారుని స్వరమును పెండ్లికుమార్తె స్వరమును లేకుండా చేస్తాను అన్నాడు మరళా వినబడేలా చేస్తాను అని కూడా చెప్పాడు.**

**ఆసా అను ఒక రాజు కాలములో**

**కూడా ఇలాంటి సంఘటనే జరిగింది.**

**==========================**

**2 దిన 15:3. నిజమైన యెలోహీమ్ అయినను ఉపదేశము చేయు యాజకులైనను, ధర్మశాస్త్రమైనను చాలా దినములు ఇశ్రాయేలీయులకు లేకుండ పోవును.**

2 దిన 15:1. ఆ కాలమున యెలోహీమ్ ఆత్మ ఓదేదు కుమారుడైన అజర్యా మీదికి రాగా అతడు ఆసాను ఎదుర్కొనబోయి యీలాగు ప్రకటించెను

2. ఆసా, యూదావారలారా, బెన్యామీనీయులారా, మీరందరు నా మాట వినుడి. మీరు యావె పక్షపువారైనయెడల ఆయన మీ పక్షమున నుండును; మీరు ఆయన యొద్ద విచారణచేసిన యెడల ఆయన మీకు ప్రత్యక్షమగును; మీరు ఆయనను విసర్జించినయెడల ఆయన మిమ్ము విసర్జించును,

**3. నిజమైన యెలోహీమ్ అయినను ఉపదేశము చేయు యాజకులైనను, ధర్మశాస్త్రమైనను చాలా దినములు ఇశ్రాయేలీయులకు లేకుండ పోవును.**

4. తమ శ్రమయందు వారు ఇశ్రాయేలీయుల యెలోహీమ్ అయిన యావె యొద్దకు మళ్లుకొని ఆయనను వెదకినపుడు ఆయన వారికి ప్రత్యక్షమాయెను.

Isaac E.Kusuma

**చాలా దినములు వరకు ఇశ్రాయేలీయులకు లేకుండ పోవును అని చెప్పాడు. తరువాత మరళా ఉంచుతాడు. విషయాన్ని జాగ్రత్తగా అర్దం చేసుకుని వాక్యాన్ని సరిగా విభజించి బోధించాలి.**

## యెషయా కాలములో

## కూడా ఇలాగే జరిగింది:

==================

యెషయా 1:10. సొదొమ న్యాయాధిపతులారా, యావె మాట ఆలకించుడి. గొమొఱ్ఱా జనులారా, మన యెలోహీమ్ ఉపదేశమునకు చెవి యొగ్గుడి.

11. యావె సెలవిచ్చిన మాట ఇదే విస్తారమైన మీ బలులు నాకేల? దహనబలులగు పొట్టేళ్లను బాగుగా మేపిన దూడల క్రొవ్వును నాకు వెక్కసమాయెను కోడెల రక్తమందైనను గొఱ్ఱెపిల్లల రక్తమందైనను మేకపోతుల రక్తమందైనను నాకిష్టములేదు.

**12. నా సన్నిధిని కనబడవలెనని మీరు వచ్చుచున్నారే నా ఆవరణములను త్రొక్కుటకు మిమ్మును రమ్మన్న వాడెవడు?**

**13. మీ నైవేద్యము వ్యర్థము అది నాకు అసహ్యము పుట్టించు ధూపార్పణము దాని నికను తేకుడి అమావాస్యయు విశ్రాంతిదినమును సమాజకూట ప్రకటనమును జరుగుచున్నవి పాపులగుంపుకూడిన ఉత్సవసమాజమును నేనోర్చజాలను.**

**14. మీ అమావాస్య ఉత్సవములును నియామక కాలములును నాకు హేయములు అవి నాకు బాధకరములు వాటిని సహింపలేక విసికియున్నాను.**

Isaac E. Kusuma

15. మీరు మీ చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందును
మీరు బహుగా ప్రార్థనచేసినను నేను వినను మీ చేతులు రక్తముతో నిండియున్నవి.

16. మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి. మీ దుష్క్రియలు నాకు కనబడకుండ వాటిని
తొలగింపుడి.

17. కీడుచేయుట మానుడి మేలుచేయ నేర్చుకొనుడి న్యాయము జాగ్రత్తగా విచారించుడి,
హింసించబడు వానిని విడిపించుడి తండ్రిలేనివానికి న్యాయము తీర్చుడి విధవరాలి పక్షముగా
వాదించుడి.

18. యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు రండి మన వివాదము తీర్చుకొందము మీ
పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును కెంపువలె ఎఱ్ఱనివైనను
అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లని వగును.

19. మీరు సమ్మతించి నా మాట వినినయెడల మీరు భూమి యొక్క మంచిపదార్థములను
అనుభవింతురు.

20. సమ్మతింపక తిరుగబడినయెడల నిశ్చయముగా మీరు ఖడ్గము పాలగుదురు యెహోవా
యీలాగుననే సెలవిచ్చియున్నాడు.

**21. అయ్యో, నమ్మకమైన నగరము వేశ్య ఆయెనే! అది న్యాయముతో
నిండియుండెను నీతి దానిలో నివసించెను ఇప్పుడైతే నరహంతకులు దానిలో
కాపురమున్నారు.**

22. నీ వెండి మష్టాయెను, నీ ద్రాక్షారసము నీళ్లతో కలిసి చెడిపోయెను.

Isaac E. Kusuma

**23. నీ అధికారులు ద్రోహులు దొంగల సహవాసులు వారందరు లంచము కోరుదురు బహుమానముల కొరకు కనిపెట్టుదురు తండ్రిలేనివారి పక్షమున న్యాయము తీర్చరు, విధవరాండ్ర వ్యాజ్యెము విచారించరు.**

24. కావున ప్రభువును ఇశ్రాయేలు యొక్క బలిష్ఠుడును సైన్యములకధిపతియునగు యాపె ఈలాగున అనుకొనుచున్నాడు ఆహా, నా శత్రువులనుగూర్చి నేనికను ఆయాసపడను నా విరోధులమీద నేను పగ తీర్చుకొందును.

25. నా హస్తము నీమీద పెట్టి క్షారము వేసి నీ మష్టును నిర్మలము చేసి నీలో కలిపిన తగరమంతయు తీసి వేసెదను.

26. మొదటనుండినట్లు నీకు న్యాయాధిపతులను మరల ఇచ్చెదను ఆదిలోనుండినట్లు నీకు ఆలోచనకర్తలను మరల నియమించెదను అప్పుడు నీతిగల పట్టణమనియు నమ్మకమైన నగరమనియు నీకు పేరు పెట్టబడును.

27. సీయోనుకు న్యాయము చేతను తిరిగి వచ్చిన దాని నివాసులకు నీతిచేతను విమోచనము కలుగును.

28. అతిక్రమము చేయువారును పాపులును నిశ్శేషముగా నాశనమగుదురు యాపెను విసర్జించువారు లయమగుదురు.

29. మీరు ఇచ్ఛయించిన మస్తకివృక్షమును గూర్చి వారు సిగ్గుపడుదురు మీకు సంతోషకరములైన తోటలనుగూర్చి మీ ముఖములు ఎఱ్ఱబారును

30. మీరు ఆకులు వాడు మస్తకివృక్షమువలెను నీరులేని తోటవలెను అగుదురు.

Isaac E. Kusuma

31. బలవంతులు నారపీచువలె నుందురు, వారి పని అగ్ని కణమువలె నుండును ఆర్పువాడెవడును లేక వారును వారి పనియు బొత్తిగా కాలిపోవును.

**ముందు గట్టిగా తిట్టాడు యావె అనవలసిన మాటలు అన్నీ అన్నాడు. తరువాత మరళా ఇస్తాను అని చెప్పాడు:**

26. మొదటనుండినట్లు నీకు న్యాయాధిపతులను మరల ఇచ్చెదను ఆదిలోనుండినట్లు నీకు ఆలోచనకర్తలను మరల నియమించెదను అప్పుడు నీతిగల పట్టణమనియు నమ్మకమైన నగరమనియు నీకు పేరు పెట్టబడును.

**గనుక హోషేయ 2:11 అనునది 70 సంవత్సరముల చెఱకాలము వరకే పరిమితము గాని యషువ మెస్సీయ + అపోస్తలుల కాలాం వరకు కాదని గ్రహించండి.**


అనుమానములు ఏమైనా ఉంటే....

నేరుగా నాకు ఫోన్ చెయ్యండి.

బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ

98493 85038


Isaac E. Kusuma